రైతులు, కౌలు రైతుల మధ్య చిచ్చుపెడుతున్న కాంగ్రెస్

జఫర్‌గఢ్ : రైతులు, కౌలు రైతుల మధ్య వ్యవసాయంపై అవగాహన లేక కాంగ్రెస్ అధ్యక్షుడు చిచ్చు పెడుతుండ్రు. ఒకవైపు ధరణిని ఎత్తి వేస్తామంటూ ప్రకటనలు చేస్తూ, మరో వైపు రైతుబంధు ఆపేందుకు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిండ్రు. కాంగ్రెస్సోళ్ల కుట్రలతో రైతుబంధు ఆగింది. రైతుల నోటికాడి ముద్ద ను కాంగ్రెస్ నేతలు ఎత్తగొటిండ్రు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలతో రైతుల భూములు రైతులవి కాకుండా పోయే ప్రమాదం ఉంది. ధరణిని కాపాడు కునేందకు, రైతులు, కౌలు రైతుల మధ్య చిచ్చు లేకుండా పోవాలంటే కాంగ్రెస్‌ను ఓట్లతో బొడ పెట్టాలె. రైతు పక్షపాతి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే రైతులందరికీ న్యాయం జరుగుతది. కాంగ్రెస్ నేతల కుట్రలకు రైతులందరం ఓట్లతో బుద్ధి చెబుతాం. అందుకు అందరం సిద్ధంగానే ఉన్నాం.

-తాటికాయల ఎల్లయ్య, వడ్డెగూడెం, జఫర్‌గఢ్

24 గంటల ఉచిత కరెంటే కావాలె

జఫర్‌గడ్, నవంబర్ 27 : రైతులకు అవసరమైన 24 గంటల కరెంట్‌ను సీఎం కేసీఆర్ సారు ఇప్పిస్తున్నరు. 3 గంటల కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే రైతులకు కరెంట్ కష్టాలు తప్పవూ. కాంగ్రెస్సోళ్లు రైతులకు 3 గంటల కరెంట్ సరి పోతదంటుండ్రు. బావుల వద్దకు వచ్చి 3 గంటల కరెంట్‌తో మోటర్ పెట్టి కాంగ్రెస్సోళ్లకు చూపెడుతాం. 3 గంటల కరెంట్‌కు నారుమడి కూడా పారదు. ఆ సంగతి కాంగ్రెస్సోళ్లకు తెల్వక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు రైతులకు అవసరం లేదు. సీఎం కేసీఆర్ సర్కారు ఇచ్చే 24 గంటల కరెంట్‌తో 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతయ్. తెలంగాణ సర్కార్ హయాం లో కరెంట్ కష్టాలు తీరి పోవడంతో మోటర్లు కాలిపోవడం లేదు. 24 గంటల కరెంట్ ఇచ్చే కేసీ ఆర్ సర్కారునే తిరిగి గెలిపించుకుంటం.

- మ్యాకల రాజు, సాగరం, జఫర్‌గఢ్

జీడికల్ ఆలయంలో భక్తుల సందడి..

అలంకరణలో స్వామివారు

లింగాలఘనపురం, నవంబర్ 27: జీడికల్ ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. జాతర ప్రారంభమవడంతో పా టు కార్తీక పౌర్ణమి కలిసి రావడం తో భక్తులు జీడికల్ గండాల్లో స్నానాలు ఆచరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూ జలు జరిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈవో శేషుభారతి, పూజారి మురళీధరాచార్యులు, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే అభ్యర్థికి ఓటెయ్యాలి

మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు

మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : ఐదేళ్లకోసారి మాత్రమే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నుకునే అవకాశాన్ని ఎవరూ దుర్వినియోగం చేసుకోకూడదని, ఎన్నికల్లో ఏ అభ్యర్థి ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తారో అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు సూచించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ఓటును సద్వినియోగం చేసుకునేలా ఇంటింటా కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలిచిన వ్యక్తి ఏ పార్టీ అని కాకుండా ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి చేశారు. అభ్యర్థి వ్యక్తిత్వం, పనితనం చూసి ఓటు వేయాలని, పార్టీని, జెండాను చూసి ఓటు వేయకూడదని, ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక కార్యదర్శి టీ హరికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ దిలీప్, ఉపాధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాస్, పద్మజ, కార్యదర్శి హనుమాన్ ప్రసాద్, ఉయ్యాల నరేందర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

లెదర్‌పార్క్‌ను పునరుద్ధరించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27: మండలంలోని నమిలిగొండలో ఏర్పాటు చేసిన లెదర్‌పార్క్‌ను పునరుద్ధరించి ఆదుకోవాలని చర్మ కార్మికుల సంఘం నాయకులు కోరారు. సోమవారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ చర్మ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదే కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రమౌళి మాట్లాడారు. చర్మ కార్మికుల కుటుంబాలను జీవనోపాధి కల్పించేందుకు నమిలిగొండ గ్రామంలో మిని లెదర్‌పార్క్ ఏర్పాటు చేశారని, దీని కోసం మద్రాసులో మాస్టర్ ట్రైనర్లుగా ఇరవై మందికి, హైదరాబాద్‌లో ట్రైనర్లుగా ఇరవై మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ వృత్తిపై నియోజకవర్గంలో సుమారు 4 వందల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. లెదర్ పార్క్‌ను పునరుద్ధరించి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అనంతపురం మల్లేశ్, మండలాధ్యక్షుడు జీడీ యాకయ్య, కార్మికులు గాదే ఈశ్వర్, ఎస్ సుధారాణి, ఎస్ శ్రీను, ఎస్ అరుణ్, దేవరకొండ అరుణ, ఇమ్మడి స్వరూప, జయ, వెంకటస్వామి పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : కూనూరులో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కడియం కావ్య

లింగాలఘనపురం : జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్న చేనేత కార్మికులు

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం..

- ప్రచారంలో పాల్గొన్న కడియం ఫౌండేషన్ చైర్మన్ కావ్య, బీఆర్ఎస్ శ్రేణులు
- కారు గుర్తుకే ఓటు వేస్తామని అన్ని వర్గాల ప్రజల హామీ

చిల్పూరు : చిన్నపెండ్యాలలో ప్రచారం చేస్తున్న మండలాధ్యక్షుడు రమేశ్‌నాయక్, బీఆర్ఎస్ శ్రేణులు

జఫర్‌గఢ్, నవంబర్ 27 : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. మండలంలోని కూనూరులో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య, కుటుంబ సభ్యులు హాజరు కాగా, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, ఉచిత నాణ్యమైన కరెంట్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, తదితర పథకాలపై అవగాహన కలిగించారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటెయ్యాలని కావ్య కోరారు. ఈ సందర్భంగా కూనూరులోని ప్రధాన వీధుల్లో ఇంటింటా ప్రచారం చేస్తూ, కిరాణ దుకాణాలు, హోటళ్లు, కూరగాయల షాపుల వద్ద కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేస్తామని, సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు హామీలు ఇచ్చారు. బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి మహిళలు, యువకులు, ఓటర్లు అధిక సంఖ్యలో హాజరు కావడంతో విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో కడియం రెండో కూతురు రమ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ రాజేశ్‌నాయక్, సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ గడ్డం లతా, ధనుంజయ్, నాయకులు కృష్ణమూర్తి, లచ్చమ్మ, చందర్‌గౌడ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కడియంకు భారీ మెజారిటీ ఖాయం

లింగాలఘనపురం : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బీఆర్ఎస్‌కు మండలంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన బైక్ ర్యాలీల్లో, ఈవీఎంల అవగాహన సదస్సుల్లో, ఇంటింటా నిర్వహించిన ప్రచారాల్లో పాల్గొన్నారు. నెల్లుట్ల బీఆర్ఎస్ కార్యాలయంలో నెల్లుట్ల చేనేత కార్మికులు జడ్పీటీసీని కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏదో ఓ రూపంలో ప్రతి ఇంటికీ చేరాయన్నారు. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ జెండా నాటుకుపోయిందన్నారు. ఎ వరెన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సీఎం కవాడం కాయమన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలవడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడిపెల్లి శ్రీనివాస్, గాడిపెల్లి రామలింగం, ఎనగందుల శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ, ఎనగందుల బాలస్వామి, సూర్యనారాయణ, దుస్స యాదగిరి, కుమారస్వామి, ఆంజనేయులు, వెంకటేశ్, భాను పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాలలో కారు గుర్తుకు ఓటెయ్యాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ జనగామ యాదగిరి ఇంటింటా ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బ్యాలెట్ పేపర్, ఈవీఎం నమూనాతో గడప గడపకూ తిరుగుతూ ఓటర్లకు కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం కావాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమాసమ్మయ్య, గ్రామ అధ్యక్షుడు హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు గడ్డమీది వెంకటాస్వామి, తాళ్లపల్లి సమ్మయ్య, గజ్జెల దామోదర్, రవీందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సుదర్శన్, సంపత్‌రెడ్డి, రాజు, శివకుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, సుగ్రీవాచారి, రాములు, రవి, నాగభూషణ్, కుమారస్వామి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

కడియం భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

రఘునాథపల్లి, నవంబర్ 27 : మూడోసారి సీఎం కేసీఆర్ కావాలని, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి భారీ మెజార్టీతో విజయం సాధించాలని వేడకుంటూ సోమవారం జడ్పీటీసీ అజయ్ ప్రత్యేక పూజలు చేశారు. అటు రాష్ట్రంలో కేసీఆర్‌కు 80 సీట్లకు పైగా రావాలని, ఇటు ఘన్‌పూర్‌లో కడియంకు భారీ మెజార్టీ రా వాలని ఆయన స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్తీక మాసంలో వెలిగించే దీపాలు సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



పూజలు చేస్తున్న జడ్పీటీసీ బొల్లం ఆజయ్